
నామినేషన్ పత్రాలపై సంతకం చేస్తున్న నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి


వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న రజత్‌కుమార్‌రెడ్డి


సీతారామపురంలో జగన్ పథకాలను తిలకిస్తున్న ప్రజలు


మెషీన్‌పై దుస్తులు కుడుతున్న నేహారెడ్డి

జనం కోసం..

ఎన్నికలు సమీపిస్తుండడంతో అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాలు, ప్రచారాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి మంగళవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తన క్యాంప్ కార్యాలయంలో పత్రాలపై సంతకాలు చేశారు. కోవూరు ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన తనయుడు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి విడవలూరు మండలంలో ప్రచారం చేశారు. సీతారామపురం మండలంలోని గ్రామాల్లో ఎల్‌ఈడీ ప్రచార రథాలు తిరిగాయి. విజయసాయి రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె నేహారెడ్డి నెల్లూరు నగరంలో ప్రచారం చేశారు. మహిళలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విడవలూరు, సీతారామపురం

ప్రచార పర్వం

బాబొస్తే జన్మభూమి కమిటీలదే రాజ్యం


పుంజులూరుపాడులో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి

వెంకటాచలం: 'టీడీపీకి ఓటు వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు రాజ్యమేలుతాయి. చంద్రబాబును నమ్మి మోసపోవద్దు' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిక్కవరప్పాడు, పుంజులూరుపాడు, గుడ్లూరువారి పాళెం, తిరుమలమ్మపాళెం గ్రామాల్లో మంగళవారం మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో చంద్రబాబు లాంటి మోసగాడు, నయవంచకుడు ఎవరూ లేరనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో రైతులు, పొదుపు మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని ఎలా మోసం చేశాడో ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. మీ కుటుంబాలకు లబ్ధి చేకూరిందని నమ్మితేనే ఓటు వేయాలని కోరుతున్న సీఎం దేశ చరిత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని స్పష్టం చేశారు. జగనన్న పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదును నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నా, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ పాలనలో మంత్రిగా ఉన్నా నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలియజేశారు. జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను గమనించి రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, యువజన విభాగం మండల కన్వీనర్ ఈపూరు రజనీకాంత్‌రెడ్డి, నాయకులు ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి, కొణిదెన మోహన్‌నాయుడు, రౌతు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థినిపై బలత్కారయత్నం


పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితురాలి బంధువులు

- పీఈటీకి దేహశుద్ధి చేసిన గ్రామస్తులు
- పోలీసులకు అప్పగింత.. కేసు నమోదు

అల్లూరు: పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ఓ విద్యార్థినిపై వ్యాయామ ఉపాధ్యాయుడు బలత్కారయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం మండలంలోని నార్త్‌మోపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. అల్లూరు ఎస్సై పి శ్రీనివాసులరెడ్డి సమాచారం మేరకు.. నార్త్‌మోపూర్‌కు చెందిన విద్యార్థిని ఇటీవల 10వ తరగతి పరీక్షలు రాసింది. బాలిక ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థులతో కలిసి ఫొటోలు తీసుకోవాలని పాఠశాలకు రావాలని ఉపాధ్యాయులు పిలిపించారు. ఆ బాలికపై క్లాస్ రూమ్‌లో ఉండగా ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇందుకూరుపేట మండలం రాముడుపాళెంకు చెందిన నిడిగుంట రాజా బలత్కరించేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆ బాలిక అక్కడి నుంచి తప్పించుకుని ఇంటికి వెళ్లిపోయింది. తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని తెలపగా అందరూ పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి మేలు

- అల్లూరు మండలంలో రామిరెడ్డి ప్రచారం
- హాజరైన బీద మస్తాన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు: 'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగింది. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలి' అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. అల్లూరు మండల పరిధిలోని నార్త్ మోపూర్, గ్రద్దగుంట, బత్రికాగోళ్లు, నార్త్ ఆములూరు గ్రామాల్లో మంగళవారం వారు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలను ప్రారంభించి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకే తీసుకొచ్చారన్నారు. 2014లో చంద్రబాబు అనేక హామీలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఈసారి కూడా అబద్ధపు హామీలు గుప్పిస్తున్నాడని, ఎవరూ నమ్మొద్దన్నారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో చంద్రబాబు ప్రజలకు ఏమి చేయకుండా జన్మభూమి కమిటీలతో ఇబ్బంది పెట్టారన్నారు. అవినీతికి పాల్పడి ప్రజా ధనాన్ని దోచుకున్నాడన్నారు. కార్యక్రమంలో కందుకూరు అసెంబ్లీ పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, అల్లూరు టౌన్, రూరల్ కన్వీనర్లు దండా కృష్ణారెడ్డి, బీద రమేష్‌బాబు, నాయకులు నీలం సాయికుమార్, బాలకృష్ణరాజు, మధురెడ్డి, దాసరి మల్లీ, దాసరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మస్తాన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు

ఉదయగిరి: ఉదయగిరి ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ నాయకులు అరవ పెంచలయ్య, ఆళ్లగడ్డ తిరుపతయ్య, ఆరోను ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు మంగళవారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లెలో మేకపాటి అభినవ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారిని ఆయన సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు. వారు మాట్లాడుతూ దళితుల పట్ల చంద్రబాబుకు ఉన్న దురాహంకారం, చులకన భావం అనే విషయాల్లో టీడీపీ వైఖరి నచ్చక వైఎస్సార్‌సీపీలో చేరుతున్నామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తాము కలిసికట్టుగా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డి గెలుపు కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జి.ఓబుల్‌రెడ్డి, జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, సొసైటీ అధ్యక్షుడు కల్లూరి రమణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మేకపాటి అభినవ్‌రెడ్డి

మామ గెలుపు కోసం కోడళ్ల ప్రచారం



ఉదయగిరి: వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం యాదవపాళెంలో ఆయన కోడళ్లు మేకపాటి నిహారికారెడ్డి, శ్రేయారెడ్డి కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికి తిరిగి జగనన్న ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలుపుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్ధానీ, ఎంపీటీసీ పెదమస్తానీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు మూలె వినయ్‌రెడ్డి, నాయకులు అక్కుల్‌రెడ్డి, యు.శ్రీనివాసులు, హరి, పద్మ, భాగ్యమ్మ, ఎంఎ సలీం, టింకరింగ్ బాబు, ఖిల్జీ సలీం, ప్రసాద్, మురళీ,శ్రీనివాసులు, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. మీలో ఒకడిగా ఉంటా


ప్రచారం చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

వింజమూరు(ఉదయగిరి): 'ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి. మీలో ఒకడిగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తా' అని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండెమడకల, నల్లగొండ్ల, చౌటపల్లి, శంఖవరం, వెంకటాద్రిపాళెంలో మంగళవారం విజయ సంకల్పయాత్రను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఎనలేని మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎల్లో గ్యాంగ్ అడ్డదారులు తొక్కి విజయం సాధించాలని చూస్తోందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రజలు రాజగోపాల్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు గణపం బాలకృష్ణారెడ్డి, మోది రామాంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, పి.కొండారెడ్డి, జి.రమణారెడ్డి, కొంకల వెంకటేశ్వరరెడ్డి, గణపం రమేష్‌రెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమశిల వద్ద కొండపై మంటలు

సోమశిల: అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్ట్ వెనుక భాగంలో ఉన్న కొండపై మంటలు చెలరేగాయి. ఇది ఆకతాయిల పనిగా అటవీ శాఖ అధికారులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఆత్మకూరులో నాలుగు నామినేషన్లు..

ఆత్మకూరు: ఆత్మకూరు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మంగళవారం 4 నామినేషన్లు దాఖలైనట్లు, ఆర్‌ఓ, ఆర్డీఓ కె మధులత తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ తరఫున టి కృష్ణ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున బొడ్డు రాజేశ్వరి, సమాజ్ వాది పార్టీ తరఫున రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా గంగినేని శ్రీనివాసులు ఒక్కొక్క సెట్ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆమె వివరించారు.

ఉదయగిరిలో ఏడు నామినేషన్లు దాఖలు

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఉదయగిరి నియోజకవర్గానికి మంగళవారం 7 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. రాడికల్ పార్టీ అభ్యర్థిగా పైడి మనోహర్, యుగతులసి పార్టీ అభ్యర్థిగా కుంకు బాలాజీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోము అనిల్‌కుమార్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా కేతిరెడ్డి కృష్ణకుమార్‌రెడ్డి, వింజమూరు శ్రీకాంత్‌రెడ్డి, బిజ్జం కృష్ణప్రియ, డాక్టర్ మూలా వెంకటరమణారెడ్డి తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్‌కుమార్‌కు అందజేశారు.

విజయసాయిరెడ్డి విజయం తథ్యం


విజయసాయిరెడ్డికి బంగారు ఓంకారం కంకణం కడుతున్న మహిళా నాయకురాలు గోర్యా జయ

ఆత్మకూరు: రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు, ఆత్మకూరుకు చెందిన గోర్యా జయ అన్నారు. మంగళవారం నామినేషన్లు దాఖలు చేసే ముందు నెల్లూరులోని ఆయన కార్యాలయం వద్ద ఆమె పలువురు పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయనకు శుభాభినందనలు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రం త్రయంబకంలో పూజ చేయించి తెచ్చిన బంగారు 'ఓంకార' కంకణాన్ని ఆమె విజయసాయిరెడ్డికి స్వయంగా కట్టారు. ఆ త్రయంబకేశ్వరుడి ఆశీస్సులతో నెల్లూరు ఎంపీగా విజయసాయన్న భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారని, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రెండో సారి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆమె ఆకాంక్షించారు.

నిమ్మధరలు (కిలో)
పెద్దవి : రూ.78
సన్నవి : రూ.60
పండ్లు : రూ.40



నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 123	బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 244
లేయర్ (లైవ్)	: 93	లేయర్ చికెన్	: 158
బ్రాయిలర్ చికెన్	: 220		

క్లుప్తంగా

డాక్టర్ కిషోర్స్ రత్నం స్కూల్ ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్స్

కావలి: పట్టణంలో డాక్టర్ కిషోర్స్ రత్నం స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించారని పాఠశాల డైరెక్టర్స్ డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్ తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థులు టి భార్గవరామిరెడ్డి 578 మార్కులతో, టి మోహన్ 572, ఎం వినయ్ కార్తీక్ 569 మార్కులను సాధించారని, పటిష్టమైన ప్రణాళికలతో కూడిన బోధనను అందించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

నలంద స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్

కావలి: పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని నలంద స్కూల్ విద్యార్థిని గుణపాటి ధనుష్క 596 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించినట్లు స్కూల్ చైర్మన్ ఎండీ మజహర్ తెలియజేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విద్యార్థినిని అభినందించారు. విద్యార్థినికి స్టేట్ ర్యాంక్ తీసుకురావడానికి కృషి చేసిన యజమాన్యాన్ని ప్రశంసించారు. కావలి విద్యార్థికి స్టేట్ ర్యాంక్ రావడం కావలికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ ఎండీ వసీం, ఎండీ ఫహీం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి వేసవి సెలవులు

ఉదయగిరి: ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం 24 నుంచి జూన్ 11వ తేదీ వరకు మండలంలోని అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించినట్లు ఎంఈఓ షేక్ మస్తాన్‌వలి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకు ఇంట్లోనే ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

జైత్రయాత్రకు సన్నద్ధం

- నేడు రాజగోపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు
- భారీగా తరలిరానున్న కార్యకర్తలు, నేతలు, అభిమానులు

ఉదయగిరి: ఉదయగిరి బరిలో సార్వత్రిక సమరానికి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సర్వ సన్నద్ధమయ్యారు. మేకపాటి కుటుంబం నుంచి ప్రజా సేవకు అంకితమైన మరో ప్రజా సేవకుడిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెడుతున్న రాజగోపాల్‌రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయగిరిలో ఇప్పటికే ప్రజాతీర్పు లాంఛనమే అని రాజకీయ పండితులు చెబుతున్న నేపథ్యంలో బుధవారం జరిగే నామినేషన్‌కు నియోజకవర్గం నుంచి విజయోత్సవంగా జైత్రయాత్రకు భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలిరానున్నారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి తొలి ఘట్టానికి రానున్నారు.

రాజగోపాల్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం

ఆత్మకూరు నియోజవర్గంలోని మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో సాధారణ రైతు కుటుంబంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి 1955 ఆగస్టు 12న మేకపాటి వెంకురెడ్డి, వెంకటసుబ్బమ్మ దంపతులకు జన్మించారు. ఉదయగిరి గడ్డపై తన ఇద్దరు సోదరుల రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న రాజగోపాల్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ప్రాథమిక విద్య సొంతూరులోనే సాగింది. నెల్లూరు వీఆర్ కాలేజీలో బీఎస్సీ పూర్తి చేశారు. అనంతరం సోదరులతో కలిసి కాంట్రాక్టర్‌గా, వ్యాపారాలు చేశారు. ప్రస్తుతం సొంతంగా వీడీబీ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బెంగళూరులో స్థిరపడి వ్యాపారాలు చేస్తున్నారు. అయితే అనూహ్య పరిణామాల్లో ఉదయగిరి నుంచి ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం చేశారు. ఉదయగిరి నియోజవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏడాది క్రితం నియమించారు. అప్పటి నుంచి నివాసం బ్రాహ్మణపల్లికి మార్చి అనునిత్యం ప్రజా సేవలో కొనసాగుతున్నారు. ఉదయగిరిలో ఇంజినీరింగ్ విద్య కోసం మేకపాటి కుటుంబం ఏర్పాటు చేసిన మెరిట్స్ కాలేజీ వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్నారు. ఆ కాలేజీని మేకపాటి కుటుంబం ప్రభుత్వానికి ఇవ్వడంతో దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి పేరుతో వ్యవసాయ కాలేజీగా మార్పు చేసింది. మొదట సారిగా ఉదయగిరి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్నారు.



మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి గడ్డ మేకపాటి అడ్డా

ఉదయగిరి ఇంత వరకు మేకపాటి కుటుంబానికి అడ్డాగా ఉంది. గత 40 ఏళ్ల నుంచి ఈ కుటుంబంతో ఉదయగిరి ప్రజలు అనుబంధాన్ని పెనవేసుకున్నారు. మేకపాటి కుటుంబ పెద్ద రాజమోహన్ రెడ్డి ఒక దఫా ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిపొందారు. మరో సోదరుడు చంద్రశేఖరరెడ్డిని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలు ఆదరించారు. ఇదే కుటుంబం నుంచి రాజారెడ్డి తొలి సారిగా ప్రత్యక్ష రాకీయాల్లో రానుండడంతో ఉదయగిరి ప్రజలు అదే ఆదరణ చూపిస్తున్నారు. ఉదయగిరి నిజయోకవర్గంలో చోటు చేసుకున్న పరిణామాలు రాజగోపాల్‌రెడ్డికి పూలబాటలుగా మారాయి. మేకపాటి కుటుంబంపై ఉన్న మమకారం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమంపై ఉన్న ఆదరణ కలిసి రాజగోపాల్‌రెడ్డి శాసనసభలో అడుగు పెట్టడం ఇక లాంఛనమే అనే ప్రచారం జరుగుతోంది.

మీ ఆశీస్సులతో నామినేషన్ వేస్తున్నా..

దుత్తలూరు: ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజలందరి ఆశీస్సులతో బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం దుత్తలూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 7 గంటలకు బ్రాహ్మణపల్లిలో బయల్దేరి నందిపాడు సెంటర్ మీదుగా వెంకటంపేట చేరుకుని అక్కడ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉదయగిరి వైఎస్సార్ సర్కిల్ వద్దకు ర్యాలీగా చేరుకుంటామన్నారు. అక్కడ పార్టీ శ్రేణులతో మాట్లాడి, ట్యాంక్‌బండ్ మీదుగా ఉదయగిరి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తానన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, కండ్లగుంట వెంకటరెడ్డి, రంగయ్య నాయుడు, పెద్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

బిట్రగుంట: బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నాగులవరం పీఏసీఎస్ అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు వెంకయ్య ఆధ్వర్యంలో తాళ్లూరు ఎస్సీ కాలనీకి చెందిన పది టీడీపీ కుటుంబాలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీసీలో చేరుతున్నట్లు ప్రకటించారు. బోగోలులోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతించారు. వైఎస్సార్‌సీపీ మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, నాయకులు పాశం రవీంద్రబాబు, బాలచంద్ర, గంగపట్ల పాపయ్య పాల్గొన్నారు.



బిట్రగుంట: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

టీడీపీ, జనసేన యువకుల చేరిక

సీతారామపురం: మండలంలోని బోడసిద్ధాయపల్లి, గుండుపల్లి గ్రామాల్లో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పలువురు యువకులు మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతం రెడ్డి సుబ్బారెడ్డి, బిట్-1 ఎంపీటీసీ పీసీ అల్లూరు రాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బసిరెడ్డి కృష్ణారెడ్డి, గుండుపల్లి, అయ్యవారిపల్లి సర్పంచ్‌లు చప్పిడి తిరుపతిరెడ్డి, దుర్గాప్రసాద్, మండల జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురం: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన యువకులు

సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి మద్దతు తెలిపిన న్యాయవాది నందా ఓబులేసు, మాట్లాడుతున్న ఎమ్మెల్యే, తదితరులు

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- విక్రమ్‌రెడ్డికి బీఎస్పీ అధ్యక్షుడు, న్యాయవాది మద్దతు

ఆత్మకూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, దీని వల్ల ప్రజల్లో ఆయనకున్న ఆదరణ మరింతగా పెరుగుతుందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది నందా ఓబులేసు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి భేషరతుగా తన మద్దతు ప్రకటించారు. దీంతో ఆయన్ను అభినందించిన ఎమ్మెల్యే ఆయన నిర్ణయాన్ని స్వాగతించారు. అనంతరం జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరే వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. న్యాయవాది ఓబులేసు సేవా భావం కలిగిన వ్యక్తి అని ఎందరో పేదలకు, దళితులకు న్యాయ సహాయం అందించడంలో ముందుండి కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి తనకు మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. నందా ఓబులేసు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో దూరంగా ఉండే దళితులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి, సచివాలయ వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారులకే అందేలా చేయడం గొప్ప విషయమన్నారు. గతంలో అప్పటి పాలకుల ఇళ్లల్లో సేవలు చేస్తే గానీ సంక్షేమ పథకాలు అందేవి కావన్నారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విజన్ ఉన్న నాయకుడని ఆత్మకూరు అభివృద్ధి కోసం గ్రామ గ్రామానికి, మొత్తం నియోజకవర్గానికి ప్రత్యేకంగా మేనిఫెస్టో తయారు చేసుకోవడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఐవీ రమణారెడ్డి, బొమ్మిరెడ్డి తారక్‌నాథ్ రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, డి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

వరికుంటపాడు: మండలంలోని గణేశ్వరాపురం పిల్లాపేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం స్థానిక ఎస్సై కె.తిరుపతయ్య దాడులు చేసి పట్టుకున్నారు. పిల్లాపేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనాల తనిఖీ

చేజర్ల: ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్ గోపికృష్ణ మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. పొదలకూరు-కలువాయి మార్గంలో ఆదూరుపల్లిలో చేజర్ల క్రాస్ రోడ్డు వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. తనిఖీల సందర్భంగా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గ వద్దని రాజకీయాలకు అతీతంగా పని చేయాలని సూచించారు. తగిన ఆధారాలు లేకుండా రూ.50 వేలకు పైబడిన నగదు కనిపించినా, బల్క్‌లో కుక్కర్లు, చీరలు వంటి వినియోగ వస్తువులు తనిఖీల్లో కనిపించినా సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా పాల్గొన్నారు.


నామినేషన్ పత్రాలపై సంతకం చేస్తున్న నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి


వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న రజత్‌కుమార్‌రెడ్డి


సీతారామపురంలో జగన్ పథకాలను తిలకిస్తున్న ప్రజలు


మెషీన్‌పై దుస్తులు కుడుతున్న నేహారెడ్డి

జనం కోసం..

ఎన్నికలు సమీపిస్తుండడంతో అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాలు, ప్రచారాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి మంగళవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తన క్యాంప్ కార్యాలయంలో పత్రాలపై సంతకాలు చేశారు. కోవూరు ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన తనయుడు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి విడవలూరు మండలంలో ప్రచారం చేశారు. సీతారామపురం మండలంలోని గ్రామాల్లో ఎల్‌ఈడీ ప్రచార రథాలు తిరిగాయి. విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె నేహారెడ్డి నెల్లూరు నగరంలో ప్రచారం చేశారు. మహిళలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విడవలూరు, సీతారామపురం

ప్రచార పర్వం

బాబొస్తే జన్మభూమి కమిటీలదే రాజ్యం


పుంజులూరుపాడులో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి

వెంకటాచలం: 'టీడీపీకి ఓటు వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు రాజ్యమేలుతాయి. చంద్రబాబును నమ్మి మోసపోవద్దు' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిక్కవరప్పాడు, పుంజులూరుపాడు, గుడ్లూరువారిపాళెం, తిరుమలమ్మపాళెం గ్రామాల్లో మంగళవారం మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో చంద్రబాబు లాంటి మోసగాడు, నయవంచకుడు ఎవరూ లేరనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో రైతులు, పొదుపు మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని ఎలా మోసం చేశాడో ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. మీ కుటుంబాలకు లబ్ధి చేకూరిందని నమ్మితేనే ఓటు వేయాలని కోరుతున్న సీఎం దేశ చరిత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని స్పష్టం చేశారు. జగనన్న పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదును నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నా, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ పాలనలో మంత్రిగా ఉన్నా నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలియజేశారు. జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను గమనించి రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, యువజన విభాగం మండల కన్వీనర్ ఈపూరు రజనీకాంత్‌రెడ్డి, నాయకులు ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి, కొణిదెన మోహన్‌నాయుడు, రౌతు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థినిపై బలత్కారయత్నం


పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితురాలి బంధువులు

- పీఈటీకి దేహశుద్ధి చేసిన గ్రామస్తులు
- పోలీసులకు అప్పగింత.. కేసు నమోదు

అల్లూరు: పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ఓ విద్యార్థినిపై వ్యాయామ ఉపాధ్యాయుడు బలత్కారయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం మండలంలోని నార్త్‌మోపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. అల్లూరు ఎస్సై పి శ్రీనివాసులరెడ్డి సమాచారం మేరకు.. నార్త్‌మోపూర్‌కు చెందిన విద్యార్థిని ఇటీవల 10వ తరగతి పరీక్షలు రాసింది. బాలిక ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థులతో కలిసి ఫొటోలు తీసుకోవాలని పాఠశాలకు రావాలని ఉపాధ్యాయులు పిలిపించారు. ఆ బాలికపై క్లాస్ రూమ్‌లో ఉండగా ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇందుకూరుపేట మండలం రాముడుపాళెంకు చెందిన నిడిగుంట రాజా బలత్కరించేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆ బాలిక అక్కడి నుంచి తప్పించుకుని ఇంటికి వెళ్లిపోయింది. తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని తెలపగా అందరూ పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మేకపాటి అభినవ్‌రెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ నాయకులు అరవ పెంచలయ్య, ఆళ్లగడ్డ తిరుపతయ్య, ఆరోను ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు మంగళవారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లెలో మేకపాటి అభినవ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారిని ఆయన సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు. వారు మాట్లాడుతూ దళితుల పట్ల చంద్రబాబుకు ఉన్న దురాహంకారం, చులకన భావం అనే విషయాల్లో టీడీపీ వైఖరి నచ్చక వైఎస్సార్‌సీపీలో చేరుతున్నామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తాము కలిసికట్టుగా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డి గెలుపు కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జి.ఓబుల్‌రెడ్డి, జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, సొసైటీ అధ్యక్షుడు కల్లూరి రమణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మామ గెలుపు కోసం కోడళ్ల ప్రచారం



ఉదయగిరి: వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం యాదవపాళెంలో ఆయన కోడళ్లు మేకపాటి నిహారికారెడ్డి, శ్రేయారెడ్డి కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికి తిరిగి జగనన్న ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలుపుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్థానీ, ఎంపీటీసీ పెదమస్తానీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు మూలె వినయ్‌రెడ్డి, నాయకులు అక్కుల్‌రెడ్డి, యు.శ్రీనివాసులు, హరి, పద్మ, భాగ్యమ్మ, ఎంఏ సలీం, టింకరింగ్ బాబు, ఖిల్జీ సలీం, ప్రసాద్, మురళీ,శ్రీనివాసులు, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి మేలు

- అల్లూరు మండలంలో రామిరెడ్డి ప్రచారం
- హాజరైన బీద మస్తాన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు: 'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగింది. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలి' అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. అల్లూరు మండల పరిధిలోని నార్త్ మోపూర్, గ్రద్దగుంట, బత్రకాగోళ్లు, నార్త్ ఆములూరు గ్రామాల్లో మంగళవారం వారు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలను ప్రారంభించి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకే తీసుకొచ్చారన్నారు. 2014లో చంద్రబాబు అనేక హామీలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఈసారి కూడా అబద్ధపు హామీలు గుప్పిస్తున్నాడని, ఎవరూ నమ్మొద్దన్నారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో చంద్రబాబు ప్రజలకు ఏమి చేయకుండా జన్మభూమి కమిటీలతో ఇబ్బంది పెట్టారన్నారు. అవినీతికి పాల్పడి ప్రజా ధనాన్ని దోచుకున్నాడన్నారు. కార్యక్రమంలో కందుకూరు అసెంబ్లీ పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, అల్లూరు టౌన్, రూరల్ కన్వీనర్లు దండా కృష్ణారెడ్డి, బీద రమేష్‌బాబు, నాయకులు సీలం సాయికుమార్, బాలకృష్ణరాజు, మధురెడ్డి, దాసరి మల్లీ, దాసరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మస్తాన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి

ఆశీర్వదించండి.. మీలో ఒకడిగా ఉంటా


ప్రచారం చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

వింజమూరు(ఉదయగిరి): 'ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి. మీలో ఒకడిగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తా' అని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండెమడకల, నల్లగొండ్ల, చౌటపల్లి, శంఖవరం, వెంకటాద్రిపాళెంలో మంగళవారం విజయ సంకల్పయాత్రను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఎనలేని మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎల్లో గ్యాంగ్ అడ్డదారులు తొక్కి విజయం సాధించాలని చూస్తోందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రజలు రాజగోపాల్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు గణపం బాలకృష్ణారెడ్డి, మోది రామాంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, పి.కొండారెడ్డి, జి.రమణారెడ్డి, కొంకల వెంకటేశ్వరరెడ్డి, గణపం రమేష్‌రెడ్డి, లెక్కల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమశిల వద్ద కొండపై మంటలు



సోమశిల: అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్ట్ వెనుక భాగంలో ఉన్న కొండపై మంటలు చెలరేగాయి. ఇది ఆకతాయిల పనిగా అటవీ శాఖ అధికారులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆత్మకూరులో నాలుగు నామినేషన్లు..

ఆత్మకూరు: ఆత్మకూరు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మంగళవారం 4 నామినేషన్లు దాఖలైనట్లు, ఆర్‌ఓ, ఆర్డీఓ కె మధులత తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ తరఫున టి కృష్ణ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున బొడ్డు రాజేశ్వరి, సమాజ్ వాది పార్టీ తరఫున రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా గంగినేని శ్రీనివాసులు ఒక్కొక్క సెట్ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆమె వివరించారు.

ఉదయగిరిలో ఏడు నామినేషన్లు దాఖలు

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఉదయగిరి నియోజకవర్గానికి మంగళవారం 7 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. రాడికల్ పార్టీ అభ్యర్థిగా పైడి మనోహర్, యుగతులసి పార్టీ అభ్యర్థిగా కుంకు బాలాజీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోము అనిల్‌కుమార్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా కేతిరెడ్డి కృష్ణకుమార్‌రెడ్డి, వింజమూరు శ్రీకాంత్‌రెడ్డి, బిజ్జం కృష్ణప్రియ, డాక్టర్ మూలా వెంకటరమణారెడ్డి తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్‌కుమార్‌కు అందజేశారు.

విజయసాయిరెడ్డి విజయం తథ్యం


విజయసాయిరెడ్డికి బంగారు ఓంకారం కంకణం కడుతున్న మహిళా నాయకురాలు గోర్శా జయ

ఆత్మకూరు: రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు, ఆత్మకూరుకు చెందిన గోర్శా జయ అన్నారు. మంగళవారం నామినేషన్లు దాఖలు చేసే ముందు నెల్లూరులోని ఆయన కార్యాలయం వద్ద ఆమె పలువురు పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయనకు శుభాభినందనలు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రం త్రయంబకంలో పూజ చేయించి తెచ్చిన బంగారు 'ఓంకార' కంకణాన్ని ఆమె విజయసాయిరెడ్డికి స్వయంగా కట్టారు. ఆ త్రయంబకేశ్వరుడి ఆశీస్సులతో నెల్లూరు ఎంపీగా విజయసాయన్న భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారని, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రెండో సారి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆమె ఆకాంక్షించారు.

నిమ్మధరలు (కిలో)
పెద్దవి : రూ.78
సన్నవి : రూ.60
పండ్లు : రూ.40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 123	బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 244
లేయర్ (లైవ్)	: 93		
బ్రాయిలర్ చికెన్	: 220	లేయర్ చికెన్	: 158

క్లుప్తంగా

డాక్టర్ కిషోర్స్ రత్నం స్కూల్ ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్స్

కావలి: పట్టణంలో డాక్టర్ కిషోర్స్ రత్నం స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించారని పాఠశాల డైరెక్టర్స్ డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్ తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థులు టి భార్గవరామిరెడ్డి 578 మార్కులతో, టి మోహన్ 572, ఎం వినయ్ కార్తీక్ 569 మార్కులను సాధించారని, పటిష్టమైన ప్రణాళికలతో కూడిన బోధనను అందించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

నలంద స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్

కావలి: పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని నలంద స్కూల్ విద్యార్థిని గుణపాటి ధనుష్క 596 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించినట్లు స్కూల్ చైర్మన్ ఎండీ మజహర్ తెలియజేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విద్యార్థినిని అభినందించారు. విద్యార్థినికి స్టేట్ ర్యాంక్ తీసుకురావడానికి కృషి చేసిన యజమాన్యాన్ని ప్రశంసించారు. కావలి విద్యార్థికి స్టేట్ ర్యాంక్ రావడం కావలికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ ఎండీ వసీం, ఎండీ ఫహిం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి వేసవి సెలవులు

ఉదయగిరి: ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం 24 నుంచి జూన్ 11వ తేదీ వరకు మండలంలోని అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించినట్లు ఎంఈఓ షేక్ మస్తాన్‌వలి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకు ఇంట్లోనే ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

జైత్రయాత్రకు సన్నద్ధం

- నేడు రాజగోపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు
- భారీగా తరలిరానున్న కార్యకర్తలు, నేతలు, అభిమానులు



మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి బరిలో సార్వత్రిక సమరానికి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సర్వ సన్నద్ధమయ్యారు. మేకపాటి కుటుంబం నుంచి ప్రజా సేవకు అంకితమైన మరో ప్రజా సేవకుడిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెడుతున్న రాజగోపాల్‌రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయగిరిలో ఇప్పటికే ప్రజాతీర్పు లాంఛనమే అని రాజకీయ పండితులు చెబుతున్న నేపథ్యంలో బుధవారం జరిగే నామినేషన్‌కు నియోజకవర్గం నుంచి విజయోత్సవంగా జైత్రయాత్రకు భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలిరానున్నారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి తొలి ఘట్టానికి రానున్నారు.

రాజగోపాల్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం

ఆత్మకూరు నియోజవర్గంలోని మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో సాధారణ రైతు కుటుంబంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి 1955 ఆగస్టు 12న మేకపాటి వెంకురెడ్డి, వెంకటసుబ్బమ్మ దంపతులకు జన్మించారు. ఉదయగిరి గడ్డపై తన ఇద్దరు సోదరుల రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న రాజగోపాల్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ప్రాథమిక విద్య సొంతూరులోనే సాగింది. నెల్లూరు వీఆర్ కాలేజీలో బీఎస్సీ పూర్తి చేశారు. అనంతరం సోదరులతో కలిసి కాంట్రాక్టర్‌గా, వ్యాపారాలు చేశారు. ప్రస్తుతం సొంతంగా వీడీబీ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బెంగళూరులో స్థిరపడి వ్యాపారాలు చేస్తున్నారు. అయితే అనూహ్య పరిణామాల్లో ఉదయగిరి నుంచి ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం చేశారు. ఉదయగిరి నియోజవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏడాది క్రితం నియమించారు. అప్పటి నుంచి నివాసం బ్రాహ్మణపల్లికి మార్చి అనునిత్యం ప్రజా సేవలో కొనసాగుతున్నారు. ఉదయగిరిలో ఇంజినీరింగ్ విద్య కోసం మేకపాటి కుటుంబం ఏర్పాటు చేసిన మెరిట్స్ కాలేజీ వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్నారు. ఆ కాలేజీని మేకపాటి కుటుంబం ప్రభుత్వానికి ఇవ్వడంతో దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి పేరుతో వ్యవసాయ కాలేజీగా మార్పు చేసింది. మొదట సారిగా ఉదయగిరి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్నారు.

ఉదయగిరి గడ్డ మేకపాటి అడ్డా

ఉదయగిరి ఇంత వరకు మేకపాటి కుటుంబానికి అడ్డాగా ఉంది. గత 40 ఏళ్ల నుంచి ఈ కుటుంబంతో ఉదయగిరి ప్రజలు అనుబంధాన్ని పెనవేసుకున్నారు. మేకపాటి కుటుంబ పెద్ద రాజమోహన్ రెడ్డి ఒక దఫా ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిపొందారు. మరో సోదరుడు చంద్రశేఖరరెడ్డిని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలు ఆదరించారు. ఇదే కుటుంబం నుంచి రాజారెడ్డి తొలి సారిగా ప్రత్యక్ష రాకీయాల్లో రానుండడంతో ఉదయగిరి ప్రజలు అదే ఆదరణ చూపిస్తున్నారు. ఉదయగిరి నిజయోకవర్గంలో చోటు చేసుకున్న పరిణామాలు రాజగోపాల్‌రెడ్డికి పూలబాటలుగా మారాయి. మేకపాటి కుటుంబంపై ఉన్న మమకారం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమంపై ఉన్న ఆదరణ కలిసి రాజగోపాల్‌రెడ్డి శాసనసభలో అడుగు పెట్టడం ఇక లాంఛనమే అనే ప్రచారం జరుగుతోంది.

మీ ఆశీస్సులతో నామినేషన్ వేస్తున్నా..

దుత్తలూరు: ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజలందరి ఆశీస్సులతో బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం దుత్తలూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 7 గంటలకు బ్రాహ్మణపల్లిలో బయల్దేరి నందిపాడు సెంటర్ మీదుగా వెంకటంపేట చేరుకుని అక్కడ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉదయగిరి వైఎస్సార్ సర్కిల్ వద్దకు ర్యాలీగా చేరుకుంటామన్నారు. అక్కడ పార్టీ శ్రేణులతో మాట్లాడి, ట్యాంక్‌బండ్ మీదుగా ఉదయగిరి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తానన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, కండ్లగుంట వెంకటరెడ్డి, రంగయ్య నాయుడు, పెద్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి మద్దతు తెలిపిన న్యాయవాది నందా ఓబులేసు, మాట్లాడుతున్న ఎమ్మెల్యే, తదితరులు

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- విక్రమ్‌రెడ్డికి బీఎస్పీ అధ్యక్షుడు, న్యాయవాది మద్దతు

ఆత్మకూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, దీని వల్ల ప్రజల్లో ఆయనకున్న ఆదరణ మరింతగా పెరుగుతుందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది నందా ఓబులేసు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి భేషరతుగా తన మద్దతు ప్రకటించారు. దీంతో ఆయన్ను అభినందించిన ఎమ్మెల్యే ఆయన నిర్ణయాన్ని స్వాగతించారు. అనంతరం జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరే వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. న్యాయవాది ఓబులేసు సేవా భావం కలిగిన వ్యక్తి అని ఎందరో పేదలకు, దళితులకు న్యాయ సహాయం అందించడంలో ముందుండి కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి తనకు మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. నందా ఓబులేసు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో దూరంగా ఉండే దళితులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి, సచివాలయ వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారులకే అందేలా చేయడం గొప్ప విషయమన్నారు. గతంలో అప్పటి పాలకుల ఇళ్లల్లో సేవలు చేస్తే గానీ సంక్షేమ పథకాలు అందేవి కావన్నారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విజన్ ఉన్న నాయకుడని ఆత్మకూరు అభివృద్ధి కోసం గ్రామ గ్రామానికి, మొత్తం నియోజకవర్గానికి ప్రత్యేకంగా మేనిఫెస్టో తయారు చేసుకోవడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఐవీ రమణారెడ్డి, బొమ్మిరెడ్డి తారక్‌నాథ్ రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, డి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

వరికుంటపాడు: మండలంలోని గణేశ్వరాపురం పిల్లాపేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం స్థానిక ఎస్సై కె.తిరుపతయ్య దాడులు చేసి పట్టుకున్నారు. పిల్లాపేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనాల తనిఖీ

చేజర్ల: ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్ గోపికృష్ణ మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. పాదలకూరు-కలువాయి మార్గంలో ఆదూరుపల్లిలో చేజర్ల క్రాస్ రోడ్డు వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. తనిఖీల సందర్భంగా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గ వద్దని రాజకీయాలకు అతీతంగా పని చేయాలని సూచించారు. తగిన ఆధారాలు లేకుండా రూ.50 వేలకు పైబడిన నగదు కనిపించినా, బల్క్‌లో కుక్కర్లు, చీరలు వంటి వినియోగ వస్తువులు తనిఖీల్లో కనిపించినా సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

బిట్రగుంట: బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నాగులవరం పీఏసీఎస్ అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు వెంకయ్య ఆధ్వర్యంలో తాళ్లూరు ఎస్సీ కాలనీకి చెందిన పది టీడీపీ కుటుంబాలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. బోగోలులోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతించారు. వైఎస్సార్‌సీపీ మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, నాయకులు పాశం రవీంద్రబాబు, బాలచంద్ర, గంగపట్ల పాపయ్య పాల్గొన్నారు.



బిట్రగుంట: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

టీడీపీ, జనసేన యువకుల చేరిక

సీతారామపురం: మండలంలోని బోడసిద్ధాయపల్లి, గుండుపల్లి గ్రామాల్లో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పలువురు యువకులు మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతం రెడ్డి సుబ్బారెడ్డి, బిట్-1 ఎంపీటీసీ పీసీ అల్లూరు రాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బసిరెడ్డి కృష్ణారెడ్డి, గుండుపల్లి, అయ్యవారిపల్లి సర్పంచ్‌లు చప్పిడి తిరుపతిరెడ్డి, దుర్గాప్రసాద్, మండల జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురం: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన యువకులు

